విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

తరగతి : 10వ సమయము : 1.30 గం॥

విషయం : తెలుగు **WORK SHEET - 1** మార్కులు : 30

**I. ఈ క్రింది పద్యములను చదివి, ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1×5 = 5**

1. వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లుఘల్లనన్.

(లేదా)

అనలజ్యోతుల నీ పతివ్రతల బాపాచారులైడాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱంగి యస్తధ్వస్తులై పోరె ? వి
త్తనయే నిల్చునె ? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన? మో
జననీ ? హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

**II. ఈ క్రింది లఘుప్రశ్నలను చదివి, సమాధానాలు రాయండి. 5×2= 10**

2. "భిక్ష" పాఠ్యభాగ కవి గురించి వివరించండి.
3. "శతకం" ప్రక్రియను వివరించండి.
4. "అన్న సేవే మిన్నగా భావించిన" లక్ష్మణుని పాత్ర స్వభావాన్ని రాయండి.
5. తన చెప్పుడు మాటలతో కైక మనస్సు మార్చిన మంథర పాత్ర స్వభావం ద్వారా నీవు ఏమి గ్రహించావు?
6. విశ్వామిత్రుని పాత్ర స్వభావాన్ని గురించి వివరించండి.

**III. ఈ క్రింది వ్యాస ప్రశ్నలను చదివి ఒకదానికి సమాధానం రాయండి. 1×5= 5**

7. ఆదిమ దశనుండి ఆధునిక దశ వరకూ సాగిన మానవ జీవన ప్రస్థానం "మాణిక్యవీణ" పాఠం ఆధారంగా విశ్లేషించండి.

(లేదా)

వెన్నెల అందచందాలను ఎఱ్ఱన వర్ణించిన తీరును మీ సొంతమాటల్లో రాయండి.

**IV. ఈ క్రింది రామాయణం ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి. 1×5= 5**

8. సీతాపహరణకు దారి తీసిన పరిస్థితులను వివరించండి.

(లేదా)

రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

**V. ఈ క్రింది రామాయణం వాక్యాలను చదివి, వాటి కాండల పేర్లు రాయండి. 5×1= 5**

9. అ) కబంధుడు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ పంపాసరస్సున్న ప్రాంతానికి చేరారు రామలక్ష్మణులు.

ఆ) సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.

ఇ) మరునాడు ప్రాతఃకాలంలో జనకుడు విశ్వామిత్ర రామలక్ష్మణులను ఆహ్వానించాడు.

ఈ) విశ్వకర్మ కుమారుడు "నలుడు" శిల్పకళానిపుణుడు. ఉత్సాహం శక్తి ఉన్నవాడు.

ఉ) అత్రి అనసూయలు సీతారామలక్ష్మణులకు సముచిత మర్యాదలు చేశారు.